ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -248 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 11 జులై 2025

# ఉద్యోగాలే కాదు.. రాజకీయాల్లోకి కూడా రండి

## కొత్త చెరువు జెడ్పీపాటశాలలో బాబు టీచర్ అవతారం

- స్టూడెంట్‌గా మారిన మంత్రి లోకేశ్
- చంద్రబాబు పాదాలకు నమస్కరించిన లోకేష్
- చంద్రబాబుతో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి
- పాఠశాలల్లో మార్పులు తీసుకవచ్చారంటూ
- మంత్రి లోకేష్ ను ప్రశంసించిన ముఖ్యమంత్రి





**పుట్టపర్తి,జూలై 10 ( ఆంధ్ర ప్రగతి ):** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రభుత్వం నిర్వహించింది. వరుసగా రెండో ఏడాదీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. మిగతాది 2లో...



# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

## 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్లు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 10 ( ఆంధ్ర ప్రగతి ):** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించ నుందని విశ్వాసంమిగతా2లో...

### మరోమారు యశోదాలో చేరిన

# కెసిఆర్



**హైదరాబాద్,జూలై 10 ( ఆంధ్ర ప్రగతి ):** మాజీ సీ ఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో మిగతాది 2లో...




# మామిడి రైతులకు కష్టాలే లేవా ?

- చంద్రబాబుపై జగన్ విమర్శలు
- మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అంటూ జగన్ విమర్శ
- నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి

# వెంటాడుతున్న ఏపీ లిక్కర్ స్కాం...

- విజయసాయిరెడ్డికి మళ్లీ నోటీసులు
- జులై 12న విచారణకు రావాలని ఆదేశం
- ఈ కేసులో ఏ5గా ఉన్న విజయసాయి రెడ్డి
- నిధుల మళ్లింపులో కీలక పాత్ర ఉన్నట్లు సిట్ అనుమానం
- తాను కేవలం విజిల్‌బ్లోయర్‌నని చెబుతున్న విజయసాయి
- మనీలాండరింగ్ కోణంలో ఈడీ కూడా దర్యాప్తు



**అమరావతి, జూలై 10 (ఆంధ్ర ప్రగతి ):** ఏపీ లిక్కర్ స్కాం కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు జారీ చేసింది. జులై 12వ తేదీన ఉదయం విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన పాత్ర చాలా కీలకంగా ఉందని భావిస్తున్న సిట్, లోతుగా ప్రశ్నించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మిగతాది 2లో...

# కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ రెడీ

### పవన్ సొంత నిధులతో నిర్మాణం

### లోకేశ్ సంస్కరణలకు ఫలితాలంటూ ట్వీట్







# విహారం..విషాదం

- ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో
- నలుగురి దుర్మరణం ఆరుగురికి తీవ్రగాయాలు
- ప్రమాదంలో మూడు నెలల చిన్నారి మృతి
- క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలింపు

# 42శాతం బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణం
- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం



**హైదరాబాద్‌జూలై 10 ( ఆంధ్ర ప్రగతి ):** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో మిగతాది 2లో...



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మెగా పీటీఎం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయుడిగా మారారు. జెడ్పీ హైస్కూల్‌లో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అంటూ స్టూడెంట్స్‌కు చెప్పారు చంద్రబాబు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతోపాటు– బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం, మంత్రి తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ

# ఉద్యోగాలే కాదు..
# రాజకీయాల్లోకి కూడా రండి



క్యాడెట్‌లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు–.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటు–తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు– ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారు. తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది మన గురువు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశాం. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోంది. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ–సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. పవన్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు

# బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు– వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించా మన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు– విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు– రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు–, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

# మామిడి రైతులకు కష్టాలే లేవా ?

● చంద్రబాబుపై జగన్ విమర్శలు

●మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అంటూ జగన్ విమర్శ

●నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి

అమరావతి, **జులై 10 ఆంధ్ర ప్రగతి :**
మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారిపోయాయంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో బయటపడిందని మండిపడ్డారు.

### బంగారుపాళ్యం ఘటనపై వక్రీకరణలా?

బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు,



మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

### మీ చర్యలే నష్టాలకు నిదర్శనం

మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.

### మా పాలనతో పోల్చుకోండి

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### అన్ని పథకాలకూ మంగళం పాడారు

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ–క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్ను ముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు– విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు–ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# వెంటాడుతున్న ఏపీ లిక్కర్ స్కాం...
## విజయసాయిరెడ్డికి మళ్లీ నోటీసులు

ఈ కేసులో విజయసాయి రెడ్డి ఏ5 నిందితుడిగా ఉన్నారు. అయితే, తాను నిందితుడిని కాదని, కేవలం ఒక "విజిల్‌బ్లోయర్"నని ఆయన వాదిస్తున్నారు. గతంలో ఏప్రిల్ 18న ఒకసారి సిట్ విచారణకు హాజరైన ఆయనను అధికారులు సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించారు. మద్యం విధానం, డిస్టిలరీ కంపెనీలు, నగదు లావాదేవీలకు సంబంధించి కీలక వివరాలు రాబట్టారు. హైదరాబాద్, విజయవాడలో జరిగిన రెండు సమావేశాల్లో తాను పాల్గొన్నట్లు అప్పట్లో ఆయన అంగీకరించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1), మద్యం కంపెనీల నుంచి సుమారు రూ. 50-60 కోట్లు లంచంగా వసూలు చేసి, ఆ నిధులను విజయసాయి రెడ్డి సహా పలువురు ప్రముఖులకు బదిలీ చేసినట్లు సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. హవాలా నెట్‌వర్క్ ద్వారా ఈ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అయితే, ఆర్థిక లావాదేవీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని విజయసాయి రెడ్డి చెబుతున్నారు.మరోవైపు, రెండు మద్యం సరఫరా కంపెనీలకు సిఫారసు చేసిన విషయాన్ని, వాటికి ఓ ఫార్మా సంస్థ నుంచి రూ. 100 కోట్ల రుణం ఇప్పించడంలో సహాయం చేశానని విజయసాయి రెడ్డి అంగీకరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూా%) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. 2019-24 మధ్య జరిగిన మద్యం అమ్మకాల్లో అత్యధికంగా నగదు రూపంలోనే లావాదేవీలు జరగడంపై ఈడీ దృష్టి సారించింది.

# కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ రెడీ
## పవన్ సొంత నిధులతో నిర్మాణం
### లోకేశ్ సంస్కరణలకు ఫలితాలంటూ ట్వీట్

అమరావతి, **జులై 10 ( ఆంధ్ర ప్రగతి ) :** బడి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుభ్రమైన, ఆరోగ్యకర వాతావరణంలో వండించాలనే ఉద్దేశంతో కడపలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ నిర్మించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. గత ఏడాది ఆ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి వెళ్లినప్పుడు జిల్లా కలెక్టర్ స్మార్ట్ కిచెన్ ఆలోచన చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన ఎక్స్ వేదికగా వీడియో పోస్టు చేశారు. స్మార్ట్ కిచెన్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులను అందించినట్లు తెలిపారు. ఇప్పుడు అక్కడి నుంచే 12 పాఠశాలలకు ఆహారం సిద్ధమవుతోందని, పోషక విలువలతో, రుచికరమైన ఆహారాన్ని వండి వార్చే కుక్స్, సహాయకులను నియమించారని చెప్పారు. ఈ కిచెన్ కచ్చితంగా అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ నిర్మాణాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను ఆయన ఎక్స్ వేదికగా పవన్ అభినందించారు. అలాగే, సీఎం చంద్రబాబు మార్గదర్శకంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కటి ఫలితాలిస్తాయని కొనియాడారు.

# విహారం..విషాదం

● ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

● నలుగురి దుర్మరణం ఆరుగురికి తీవ్రగాయాలు

● ప్రమాదంలో మూడు నెలల చిన్నారి మృతి

● క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలింపు

ఓర్వకల్లు, **జులై 10 ( ఆంధ్ర ప్రగతి :** : విహారయాత్ర ఓ కుటుంబంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు సంబరంగా విహార యాత్రకు వెళ్లి సరదాగా ముగించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా మృత్యు వెంటాడింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై సోమయాజులపల్లె-కాల్వబుగ్గ గ్రామాల మధ్యలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఓర్వకల్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. వివరాలు.. కడప జిల్లా మైదుకూరుకు చెందిన పది మంది కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు విహారయాత్ర వెళ్లారు. యాత్ర ముగించుకొని స్కార్పియో వాహనంలో బయలు దేరారు. కాల్వబుగ్గ సమీపంలో రాగానే నంద్యాల వైపు వెళ్తున్న బండల లోడు ట్రాక్టర్‌ను స్కార్పి యో వాహనం వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ పఠాన్ మున్ని (35), షేక్ కమాల్ బాషా(50) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మైదుకూరు చెందిన మాబుచాన్(50) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గాయాలైన మూడు నెలల చిన్నారి షేక్ నదియా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు షేక్ ఖాదర్‌బీ, షేక్ షరీఫ్ శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కళ్లముందే తమ కూతురు మృతిచెందడంతో రోదిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఈ ప్రమాదంలో షేక్ షరీఫ్, స్కార్పియో డ్రైవర్ శ్రీహరికి తల వెనుక, నుదుటిపై గాయాలయ్యాయి. షేక్ మున్నాకు ఎడమ కన్ను, ముక్కుకు, షేక్ ఖాదర్‌కు ఎడమ చెవిపైన గాయాలయ్యాయి. షేక్ అబ్దుల్ ఖాదర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. షేక్ జానీకి ఎడమ వైపు, నుదుటిపైన గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టడంతో స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన స్థలాన్ని కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ చంద్రబాబునాయుడు, ఎస్ఐ సునీల్ కుమార్ పరిశీలించారు. ఓర్వకల్లు పోలీసులు అక్కడికి చేరుకొని వెళ్లి వాహనాలకు అంతరాయం లేకుండా క్లియర్ చేసి క్షతగాత్రులను 108, టోల్‌ప్లాజా అంబు లెన్సులో కర్నూలు ప్రభుత్వా సుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా..
# ప్రభుత్వ పాఠశాలలు.!

**మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే.**
**విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలి.**
**ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలతో పాటు యోగా నేర్పిస్తున్నారు.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**









**ఆంధ్ర ప్రగతి వెలిగోడు, జూలై 10:** ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ వెలిగోడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందిన తల్లులు విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి... హాజరు మార్కుల వివరాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. బాగా చదివి మార్కులు పెంచుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. పాఠశాల విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాల పైన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అంతా కలియ తిరిగి తరగతి గదులను, పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మెగా పీటీఎం 2.0 లోగో తో ఫోటోలు దిగారు. అలాగే విద్యార్థులతో కలిసి పాఠశాలలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆలోచన, విద్యాశాఖ మంత్రి గారి ఆశయం మేరకు జిల్లాలో 1959 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు 3.14 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ఈ పాఠశాలలన్నిటిలో మెగా పిటిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వీటితోపాటు 149 కళాశాలల్లో కూడా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించడంతోపాటు విద్యా ప్రమాణాలు పెంచడం, పిల్లలను ఉన్నత స్థానంలో స్థిరపడేటట్లు ఏ విధంగా చేయాలి, ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా పిల్లలకు ఏ విధంగా అండగా నిలబడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. పాదాభివందనం కార్యక్రమంలో ఎంతో చక్కగా తల్లిదండ్రులు మాట్లాడారు. పైకి ఎదుగుతున్న కొద్ది తల్లిదండ్రుల ఆలోచనలు, గురువుల బోధనలను మార్గదర్శకంగా తీసుకొని సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడాలన్నారు. చదువుతోపాటు ఎక్స్ట్రా కలిక్యులర్ యాక్టివిటీస్ లో కూడా విద్యార్థులు దృష్టి సారించాలి. సమాజంలో ఉన్నతంగా ఉండాలంటే పాజిటివ్ దృక్పథంతో విద్యార్థులు మెలగాలి. మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మనూన్యత భావంతో ఉండకుండా పట్టుదలతో ప్రయత్నించి విజయం సాధించాలన్నారు. విద్యార్థులు పాఠశాలలను దేవాలయంగా భావించాలన్నారు. పాఠశాల విద్యలో కొత్త అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యతో పాటు ఆటలు పాటలు యోగా కూడా నేర్పిస్తున్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 పేరుతో కార్యక్రమం నిర్వహించి పాఠశాల విద్యలో అందించే సౌకర్యాలు సదుపాయాలపై చర్చించడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందాల్సిన పథకాలపై సమగ్రంగా చర్చించారని.. విద్యా తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం లాంటి పలు కీలక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి, విద్యార్థుల అందరితో కలిసి భోజనం చేశారు. అంతకుముందుగా ప్రారంభంలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకం.

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం, జూలై 10:** నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని బలపనూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. బడికి వెళ్లేలా పిల్లలను ప్రోత్సహించడమే కాకుండా వారి నైతిక, మానసిక వికాసానికీ తోడ్పడాలని సూచించారు. విద్య అనేది పాఠ్యాంశాలతో పాటు విలువల బోధన కూడా కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేగాక, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహార పదార్థాలను సమయానికి అందించాలని ఆహార తయారీదారులకు, పాఠశాల అధికారులకు సూచించారు. మంచి ఆహారమే ఆరోగ్యానికి బేస్ అని పేర్కొంటూ, పథకం నాణ్యతపై తల్లిదండ్రుల సహకారంతో పర్యవేక్షణ జరగాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. "ప్రకృతిని ప్రేమించడం మన భవిష్యత్ తరాల బాధ్యత"అని చెప్పారు. ప్రతి విద్యార్థి ఏక పేడ్ మా కే నామ్ పేరుతో ఒక మొక్క నాటి దానిని పెంచాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంలో పాల్గొన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు జేసి అభినందనలు తెలియజేశారు.

## సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 10:** గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక సాయిబాబా గుడి నందు ఆలయ కమిటీ వాళ్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజాన్ని భక్తి మార్గంలో నడిపిస్తూ, మానవసేవే మాధవ సేవగా భావించి , నంద్యాలలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టినటువంటి ఆలయ కమిటీ వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మన పిల్లలకు కూడా భక్తితో పాటు వారిని సన్మార్గంలో నడిపించిన వారం అవుతామని, అలాగే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటూ, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సాయిబాబాను ప్రార్థించినట్లు మంత్రి ఫరూక్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీల సభ్యులు, సాయిబాబా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం
# రాష్ట్ర ప్రభుత్వం కృషి

**రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 10:**
తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం చదువుల పండగ మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనతో నంద్యాల నియోజకవర్గంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న గర్ల్స్ హై స్కూల్ నందు గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రి నారా లోకేష్ ఆలోచించి కార్పొరేషన్ స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారన్న విషయమై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో ప్రోగ్రెస్ రిపోర్టులు సైతం అందజేయడం జరుగుతుందన్నారు .ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యపడుతుందని ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిబద్ధత విద్యారంగ పురోగతికి మూలస్తంభమని పేర్కొన్నారు. బాల, బాలికల విద్యపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, పాఠశాలలో మరింత వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్ధిపై తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకున్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విడుదల చేసి పంపిణీ చేశారు అలాగే విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టును అందించారు. ప్రతిభ ఘనపరచిన విద్యార్థినిలకు బహుమతులు, ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష.!

**మహిళలు / చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే శిక్ష తప్పదు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 10:**



చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామ పొలిమేరలోని లక్ష్మారెడ్డి పొలంలో ఫిర్యాదు కూతురు అయిన 4 సంవత్సరాలు వయస్సు కలిగిన చిన్న పాపం మీద ముద్దాయి అయిన కొండబోయిన చిన్న ఎల్లయ్య ఏ తెలుగు ఎల్లయ్య, అత్యాచారం చేసినాడని ఫిర్యాది ముద్దాయి పై ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి ఎస్సై ఈ మారుతి ఎఫ్ఐఆర్ నమోదు నమోదు చెయ్యడం జరిగింది.అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్స్ అయిన శ్రీ ఏ. రాజేంద్ర డి.ఎస్.పి, ఆళ్లగడ్డ కేసు ను అన్నీ కోణాల్లో క్షుణ్ణముగా దర్యాప్తు చేసి, ముద్దాయి అయిన కొండబోయిన చిన్న ఎల్లయ్య ఏ తెలుగు ఎల్లయ్య ను అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపడం జరిగింది.తదనంతరం దర్యాప్తు పూర్తిచేసి సెషన్స్ జడ్జి, ఫోక్సో కర్నూలు కోర్ట్ నందు మొత్తముగా 22 మంది సాక్షులతో చార్జి షీట్ ఫైల్ చెయ్యడం జరిగింది.సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నిరంతర పర్యవేక్షణ,ఆళ్లగడ్డ డి.ఎస్.పి కే. ప్రమోద్ గారి సూచనలతో ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ డి మురళీధర్ రెడ్డి గారి ఆద్వర్యంలో చాగలమర్రి ఎస్సై బి సురేష్ పోలీసు వారు సరైన సాక్షాదారాలను కోర్టుకు సమర్పించగా సదరు కేసుకు సంబందించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు సి వి శ్రీనివాసులు వాదనలు వినిపించగా జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్ట్ కర్నూల్ వారు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 50,000/- రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించటమైనది. క్రమము తప్పకుండా సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా హాజరు పరచేలా చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన డి మురళీధర్ రెడ్డి, చాగలమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన బి సురేష్ మరియు కోర్ట్ పిసి 645 పి ఈశ్వరయ్య ను, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

**-నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 10:**



ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేలా ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త పని చేయ్యాలని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ సూచించారు. నంద్యాల పట్టణంలోని పార్టీ కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ, "గతంలో ఎన్నడూ లేని విధంగా కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు 'తల్లివందనం' నిధులు ప్రతి తల్లికి నేరుగా ఖాతాలో జమవుతున్నాయన్నారు,మొదటి నెల నుంచే పెన్షన్లు పెంచి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మరి అందిస్తున్నాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు కడుపు నిండా భోజనం , మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ ఖాతాలో జమ, రైతులకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ నిధులు అందనున్నాయి. ఆగస్టు 15 నుండి ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం మహిళలకు లభించబోతుందన్నారు.అలాగే రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కోసం దేశవిదేశీ పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి మాత్రమే పదవులు, సీట్లు లభిస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, క్లస్టర్ ఇంచార్జ్ లు మరియు పట్టణ వార్డు ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను మంచిమార్గంలో నడిపించాలని కోరిన తాటికొండ బుగ్గ రాముడు.

**పండుగ వాతావరణంలో బడిలో వేడుకలు.**

**చదువుల పండగ మెగా పిటిఎం 2.0 కార్యక్రమం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:**విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం వారిని మంచిమార్గంలో నడిపించాలని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు అన్నారు.పట్టణంలోని స్థానిక 38వ వార్డు నందమూరి నగర్ నందు పురపాలక ఉన్నత ఉర్దూ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని పండుగ వాతావరణంగా గురువారం మెగా పిటిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ అందరికి విద్య మన బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నడం సంతోషమన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్కేల్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం గురు పౌర్ణమి పండుగ సందర్భంగా హెడ్మాస్టర్ జానీ మరియు పాఠశాల సిబ్బంది ని సన్మానించడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, హెడ్ మాస్టర్ జానీ,విద్యా కమిటీ చైర్మన్ పర్వీన్,షేక్షావలి,హిమమ్ హుస్సేన్, చిన్న రాముడు, ఉజార్ బాష,విజయ్ తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ద

# మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు

**కర్నూలు జులై 10ఆంధ్ర ప్రగతి** సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు నందలి బ్యాంకు మేనేజర్లు, చిట్ ఫండ్ మేనేజర్లు మరియు మున్సిపల్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను ఎలా పరిష్కరించాలో అనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఉమ్మడి జిల్లాలలో మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి రోజు భాగంగా కర్నూలు నందలి బ్యాంకు మేనేజర్లు, మున్సిపల్ అధికారులు, చిట్ ఫండ్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. మీడియేషన్ వల్ల సమయం వృధా కాదు ఎటువంటి డబ్బు ఖర్చు పెట్టాల్సిన పనిలేదు కక్షిదారులకు సరళంగా త్వరగా న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈ మెడియేషన్ ద్వారా పరిష్కారమైన కేసులపై అప్పీలుకు ఆస్కారం ఉండదని తెలియజేశారు. అనంతరం మీడియేషన్ పై శిక్షణ పొందిన న్యాయవాది ఉమాదేవి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. మరొక మీడియేషన్ న్యాయవాది ఆశా బాయ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వంలో కక్షి దారులు తమకు అనుకూలమైన రీతిలో పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.

# విద్యా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి.

**విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ విద్యాసంస్థలు. - పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:**




రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ ఇందిరా కి వినతిపత్రాన్ని అందజేశారు. కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటి జేఈఈ మెయిన్స్ ,నీట్ పుస్తకాల పేర్లతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే విద్యాశాఖ అధికారులు గుర్తింపు రద్దు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా రఫీ,కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు.కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాలలో కరకర వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు, రాష్ట్ర కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు నాగరాజు, సోమశేఖర్, శీను, నవీన్, వెంకటేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# మా భూములు మాకివ్వండి...

## ఏల్ కె తండా రైతులు -ఎండి ఎదుట ఆవేదన

**గిరిజన రైతులకు న్యాయం చేయండి.**

**గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్.**

**రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**




**ఆంధ్ర ప్రగతి విజయవాడ జులై 10:**

గిరిజనుల భూముల్లో అక్రమంగా గ్రీన్ కో యాజమాన్యం సోలార్ లో భూములు కోల్పోయిన రైతులు ఎండి కమలాకర్ బాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

గడివేముల మండలంలో సోలార్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కే తండా గ్రామంలో భూములు కోల్పోయిన రైతులతో కలిసి మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్, జీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గురువారం విజయవాడ తాడేపల్లి లోని ఉన్న గ్రీన్ కో ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసి తమ గోడును విన్నవించి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కే తండా గ్రామంలో 1972 లో గిరిజన రైతులకు మజర గ్రామమైన చనకపల్లె పొలిమేర సర్వే నంబర్ 795 797 802 సర్వేలో ప్రభుత్వం పట్టా మంజూరు చేశారు. వన్ బి అడంగల్ పట్టా పాస్ పుస్తకాలు అన్ని రైతుల పేరు మీదే ఉన్నాయి అప్పటి నుండి గిరిజనుల తాత ముత్తాతల కాలం నుండి భూములను వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటు ఆ భూమి మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు.2023 సంవత్సరంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థకి అప్పటి తాసిల్దార్ శ్రీనివాసులు గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వాళ్లకు అప్పగించడం జరిగింది. 2023 నుండి ఇప్పటిదాకా రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారి పైన దౌర్జన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతుల అనుమతి లేకుండా వారి పేర్ల మీద ఉన్న 25 ఎకరాల భూమిని గ్రీన్ కో కంపెనీ వాళ్ళ పేరుమీద మార్చుకున్నారు.జరిగిన అన్యాయం గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తే దిక్కున చోట చెప్పుకోండి అంటూ సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు.పట్టా పాస్ బుక్కు వన్ బి అడంగల్ పరిగణలోకి తీసుకున్న హైకోర్టు గిరిజనుల భూమి మీద ఎలాంటి నిర్మాణాలు, కట్టడాలు, పనులు చేయొద్దని నిలుపుదల చేయాలంటూ హైకోర్టు స్టే ఆర్డర్ డబ్ల్యూ పి నెంబర్: 3018/2025. డబ్ల్యూ పి నెంబర్: 9712/2025 ఇచ్చి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా కోర్టు ఉత్తర్వులను లెక్కచేయకుండా ధిక్కరిస్తూ పొలాల్లో దిగి సోలార్ పనులు సాగిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులతో మాకు పని లేదంటూ సోలార్ యజమాన్యం, అధికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. 8 మంది రైతులు 25 ఎకరాల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా వారి పేరిట ఆన్లైన్లో ఎక్కించుకొని మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గిరిజన రైతులు మేనేజింగ్ డైరెక్టర్ ఎదుట మొరపెట్టుకుంటున్నారూ. గిరిజన రైతులకు న్యాయం జరగకపోతే సోలార్ ప్రాజెక్టు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, యువజన అధ్యక్షులు హనుమంతు నాయక్, రైతులు బద్దు నాయక్, సామే నాయక్, జీవుల నాయక్, హిమీ బాయి, వెంకట రాముడు, స్వామి నాయక్ సీతమ్మ బాయి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. -సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**పి4 ఫోర్ మోడల్ సర్వే పగడ్బందీగా చేపట్టాలి.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 10:**

జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి స్వర్ణాంధ్ర పి-4, ప్రజా సానుకూల అవగాహన, సీజనల్ వ్యాధులు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జేసిలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

నంద్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ విసీ లో పాల్గొన్నారు.

విసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...వర్షాకాలంలో అంటివ్యాధులు ప్రబలకుండా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా వసతి గృహాలలో హాస్టల్ వార్డెన్ లు పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్, బేతంచెర్ల, మండలాలలో పారిశుద్ధంపై వ్యతిరేక వార్తలు వస్తున్నాయని వీటిపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందని పి-4 మోడల్ సర్వే గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే మార్గదర్శలను గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ అంశాల గురించి కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 11 జులై 2025

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ కి రెండు కళ్ళు.

## -సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 10:**
నంద్యాల పట్టణంలోని10 వార్డ్ నందు ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ “ సుపరిపాలనలో తొలి అడుగు “ కార్యక్రమం పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సుపరిపాలనతో తొలి అడుగు పాంప్లెట్లు పంచి , భూత్ ఇన్చార్జిలతో మై టిడిపి యాప్ లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి 13 వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు గా మొత్తం గా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నామన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు , యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నామన్నారు. అలాగే రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నామని , ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 10వ వార్డు టిడిపి ఇంచార్జ్ అన్వర్ , క్లస్టర్ ఇంచార్జ ఉప్పరి సురేష్ కుమార్ , బీసీ సాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు , ఖాదర్ భాష (భాయో), ఆసిఫ్ , ఆమీన్, జాకీర్ మౌలిసా, రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 10:**
నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి,అక్షరాంధ్ర ఉల్లాస్-2, కార్యక్రమంపై జిల్లాస్థాయి అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ...నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా 1,00,586 మంది నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని టార్గెట్ ఇవ్వడం జరిగిందని ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్ సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ఆగస్టు 7, ఏడవ తేదీన జిల్లాలో అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభించి మార్చి చివరినాటికి విజయవంతంగా జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. వయోజన విద్యాశాఖ తరఫున నిరక్షరాశులు అందరికీ టెస్ట్ బుక్స్, వర్క్ షీట్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి, డీఈవో నంద్యాల జిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు కె చంద్రశేఖర్ రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ మోడల్ ఆఫీసర్, తదితరు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం.

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.- బండి ఆత్మకూరులో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం.






**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జూలై 10:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సూచనతో శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజన్న మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారు. నాణ్యమైన విద్య, యూనిఫాం, పుస్తకాలు, సన్న బియ్యంతో రోజుకో మెనుతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారు అనే విషయమై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో ప్రోగ్రెస్ రిపోర్టులు సైతం అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లకు సీట్లు లేవు అని చెప్పే రోజులు వస్తాయని, అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ చర్యలు తీసుకున్నారని అన్నారూ.

# వీరారెడ్డి పల్లెలో ఎమ్మెల్యే భూమా తొలి అడుగు కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జులై 10:** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఏడాది సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు విద్యార్థులు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పెన్షన్లు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏడాది కాలంలోనే ప్రజా రంజకంగా నిర్వహించడం జరిగిందన్నారు. వీరారెడ్డిపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు గ్రామ నాయకుడు కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కర్నూడు కడప జిల్లాలలో2 లక్ష/ల ఎకరాలు ఉంటే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మాత్రం కేవలం ఒక్క నియోజకవర్గంలోనే లక్ష్య ఎకరాలకు పైగా కేసీ కెనాల్ ఆయకట్టు ఉన్నదని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఘనత భూమా కుటుంబానిదే అని వైసిపి మాటలు నమ్మే పరిస్థితిలో జనం లేరని అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి అధికారులు మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, సూరా రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య, సిరిగిరి రాంభూపాల్ రెడ్డి, శకుంతలమ్మ, జయ భారత రెడ్డి, బూసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో 20 వ తేదీ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్.

**నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. :వేదిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్.**

**ఈ టోర్నమెంట్ లో జాతీయస్థాయి చెస్ స్కూల్స్ టోర్నమెంట్ కు రాష్ట్ర జట్టు ఎంపిక.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఈనెల 20వ తేదీ స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ వివరాలను ఈరోజు రామకృష్ణ డిగ్రీ కళాశాల లో జరిగిన సమావేశంలో ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ, టోర్నమెంట్ చైర్మన్ హేమంత్ రెడ్డి, రాష్ట్ర చెస్ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి టోర్నమెంట్ వివరాల పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 6,8,10,12,14 ,16 సంవత్సరాల లోపు కేటగిరీలలో ఓపెన్ మరియు బాలికలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహిస్తామని, ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన వారితో జాతీయ స్థాయి చెస్ స్కూల్ టోర్నమెంట్ లో పాల్గొనే రాష్ట్ర జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు వివిధ కేటగిరీలలో బహుమతులను అదే రోజు సాయంత్రం అందజేస్తారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ లో క్రీడాకారులుగా నమోదు చేసుకున్న వారు ఈనెల 16వ తేదీ లోపు **WWW.apchess.org** వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవలసి ఉంటుంది. ఇతర వివరాలకు 9010451585 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# భారతదేశం అంతా కమలమయం అయ్యేలా గురూజీ ఆశీర్వాదం.

## ...ప్రపంచంలో అభివృద్ధి చెందే దేశాల మాదిరి భారతదేశం అభివృద్ధి చెందాలి.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై10:**
భారతదేశం అంతా కమలమయం అయ్యేలా మధుసూదన్ గురూజీ ఆశీస్సులునంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తీసుకున్నారు.దేశ వ్యాప్తంగా గురుపౌర్ణమి సందర్భంగా ప్రధాని మోదీ నిర్ణయాల మేరకు భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆశ్రమాలు,పీఠాధిపతులు,గురూజీ ల ఆశీర్వాదాలు బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో నంద్యాల పట్టణ శివారులోని సుగాలీ తాండా లోని శ్రీ చక్ర పీఠంలో మధుసూదన్ గురూజీ ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ భారతదేశం అంతా కమలమయం అయ్యేలా గురూజీ ఆశీర్వాదం తీసుకున్నామన్నారు.ప్రపంచంలో అభివృద్ధి చెందే దేశాల్లో భారత దేశం అభివృద్ధి చెందాలన్నారు.భారత దేశంలో ప్రజలు ప్రశాంతమైన జీవితంతో పాటు మత కల్లోలాలు లేకుండా అభివృద్ధి వైపు పయనించాలన్నారు.ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు దరిచేరాలన్నారు.భారతదేశం అభివృద్ధి చెంది ప్రపంచదేశాల అభివృద్ధి సరసన చేయాలన్నారు.ప్రధాని మోదీ పాలనలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి ఉరకలు వేస్తుందని అన్నారు.జాతీయ రహదారులు, పరిశ్రమలు,ఓడరేవులు,గ్రామీణ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధపెట్టారన్నారు.బిజెపి 11 ఏళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.ప్రపంచదేశాల్లో అభివృద్ధి ఎలా జరుగుతుందో భారతదేశంలో సైతం అలాంటి అభివృద్ధి చెందాలంటే భారతదేశం అంతా కమలమయం కావాలన్నారు.అనంతరం గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ జంబులా పరమేశ్వరి దేవాలయం సమీపంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ను దర్శించుకున్నాడు.వేద పండితులు ఆశీర్వదించారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా శ్రీ షిర్డీ సాయిబాబా పల్లకిసేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, బిజెపి సీనియర్ నాయకులు మేడా మురళీధర్,నిమ్మకాయల సుధాకర్,నంద్యాల రూరల్ మండలాదక్ష్యులు గురు బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



## గోస్పాడు రైతులకు సంబంధించిన

# 700 టిక్కీల జొన్నలు మాయం..!

- 3500 టిక్కీల జొన్నలు దించితే....2800 టిక్కీల జొన్నలే ఉన్నాయంటున్న అధికారులు.
- మే నెలలో జొన్నలు దించిన నేటి వరకు ఆన్లైన్లో ఎక్కించలేదంటున్న రైతన్నలు.
- ప్రభుత్వం జొన్నల డబ్బులు ఇస్తుందో లేదో అంటున్న రైతన్నలు.
- యాలూరు సొసైటీ ద్వారా జొన్నలు తరలించిన రైతులు.
- అధికారులు విచారించి 3500 టిక్కీల జొన్నలకు డబ్బులు చెల్లించాలని కోరుతున్న రైతులు.
- 700 టిక్కీల జొన్నల విలువ 7 లక్షలు అవుతుందన్న రైతన్నలు.

...లబోదిబోమంటున్న రైతన్నలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:**
రైతన్నలు ఆరుగాలం శ్రమించి ఎండనక,వాననక కష్టపడిన జొన్నలు ప్రభుత్వ గోడౌన్ లలో పెట్టిన రైతులకు 700 టిక్కీలు మాయమయ్యాయి తెలుసుకొని కంట తడిపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం జొన్న రైతులను ఆదుకునేందుకు క్వింటాలుకు 3371 రూపాయలు మద్దతు ధర ప్రకటించడంతో రైతన్నలు ఎంతో సంతోషపడ్డారు.పండించిన జొన్నలు ఆనందంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన గోడౌన్లలో దించి తమ జొన్నలు ఆన్లైన్ లో ఎక్కిస్తే డబ్బులు వస్తాయని రైతులు ఎంతో సంతోషించారు.జొన్న పంట అధికంగా పండడంతో అన్ని ప్రాంతాలకు చెందిన రైతులు నంద్యాల,గోస్పాడు,ఆళ్లగడ్డ ప్రాంతాల్లో మార్క్ ఫెడ్ అధికారుల ఆదేశాల మేరకు ఆయా గోడౌన్ లలో కోణాల తిక్కులను తరలించారు.ప్రభుత్వం జూన్ 30 న ఆన్లైన్ ను నిలుపుదల చేయడంతో కొందరు రైతులకు సంబంధించిన జొన్నలు ఇంకా ఆయా గోడౌన్ లలో ఉండడంతో కొందరు రైతులు తమ జొన్నలు ఆన్లైన్ లో ఎక్కించకపోగా తమ జొన్నలు తక్కువగా ఉన్నాయని కొందరు అధికారులు,సిబ్బంది చెప్పడంతో రైతులు గగ్గోలు పెడుతున్న సంఘటన నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలో చోటుచేసుకుంది. రాజకీయ నాయకులు,అధికారులు వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా పలితం లేకపోవడంతో కొందరు రైతులు కె.ఎస్.కె.న్యూస్ ప్రతినిధి దృష్టికి తీసుకొచ్చి వారి వద్ద ఉన్న ఆధారాలు అందించారు.వివరాల్లోకి వెళితే నంద్యాల నియోజక వర్గం గోస్పాడు మండలంలోని గోసుపాడు,పసురుపాడు గ్రామాలకు చెందిన దాదాపు 30 నుంచి 35 మంది రైతులు యాలూరు సొసైటీ ద్వారా 8 లారీల్లో 3500 టిక్కీల జొన్నలు దీనగుంట్ల లోని పి.వి.ఎస్.అర్ గోడౌన్,ఆళ్లగడ్డలోని మార్కెట్ యార్డ్ కమిటీ,సి.డబ్లు.సి గోడౌన్ లలో రైతులందరూ తాము పండించిన 3500 టిక్కీల జొన్నలు మే8,9 10,11 తేదీల్లో ఆయా గోడౌన్ లలో దించి టిప్ షీట్లు,వే బిల్లులు తీసుకున్నారు.ప్రభుత్వం జూన్ 30 న జొన్నల కొనుగోలు ను నిలిపివేసింది.ప్రభుత్వం జొన్నలకు మద్దతు ధర ప్రకటించడంతో త్వరలో డబ్బులు చేతికి వస్తాయనే ఆనందలో ఉన్న సమయంలో ప్రభుత్వం జొన్నల కొనుగోలు ను నిలిపివేయడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది.ఈ నేపథ్యంలోనే ఆయా గోడౌన్ లలో జొన్నల టిక్కీలు ఉండడంతో కొందరు రైతులు తమ జొన్నలు ఎలా ఉన్నాయని చూసేందుకు వెళ్లిన వారికి కొందరు,అధికారులు,సిబ్బంది చెప్పిన విషయం విని గుండెలు పగిలాయి.ఆయా గోడౌన్లలో దించిన 3500 టిక్కీల జొన్నలలో ప్రస్తుతం 2800 టిక్కీలు ఉన్నాయని చెప్పడంతో మేము పెట్టిన జొన్నలు ఎక్కడికి పోయాయని రైతులు ప్రశ్నించినా పొంతన లేని సమాధానాలు ఇచ్చారని రైతులు వాపోతున్నారు.ఒకసారి అన్ని ఉన్నాయని,ఒకసారి ఇన్నే ఉన్నాయని చెప్పడంతో దిక్కు తోచక మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులను కొందరు రైతులు కలిసి జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొంటున్నారు.ఆ అధికారి రైతులతో మాట్లాడుతూ మీ వద్ద ఆధారాలు ఏమున్నాయి ప్రశ్నించడంతో యాలూరు సొసైటీ ద్వారా జొన్నలు దింపిన సమయంలో టిప్ షీట్లు,వే బిల్లులు చూపించడంతో విచారణ చేస్తానని చెప్పినట్టు రైతులు పేర్కొన్నారు.అధికారులు జొన్నలు మాయమైన విషయాన్ని విచారణ చేయడం లేదని తెలుసుకున్న కొందరు రైతులు రాజకీయ నాయకుల వద్దకు వెళ్ళినా పలితం లేకపోవడంతో కె.ఎస్.కె.న్యూస్ ప్రతినిధి కి ఆధారాలు అందించారు.రైతులు మే నెలలో జొన్నలు దించిన ఇప్పటివరకు ఆన్లైన్ లో ఎక్కించకపోగా 7 లక్షలు విలువచేసే 700 టిక్కీలు కనపడకపోవడం విశేషం.అధికారులు ఇప్పటికైనా ఆయా గోడౌన్ లలో తనికీలు నిర్వహించి 3500 టిక్కీల జొన్నలకు ప్రభుత్వం ఆన్లైన్ లో ఎక్కించి వెంటనే రైతులకు డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.రైతులు ఆయా గోడౌన్ లలో యాలూరు సొసైటీ ద్వారా దించిన టిప్ షీట్స్,వే బిల్లులు మీరే చూడండి.రైతులను ఆదుకోండి.జొన్నలు ఒకవేళ మయం అయివుంటే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతంకావు.

---

# రైతు నగర్ 30 కోట్ల స్థలం...వెనుక




# చిత్ర విచిత్రాలు..!

- గవర్నర్ పేరిట స్థలాలను ఆక్రమించిన కత్తి శ్రావణిరెడ్డి.
- క్షేత్రస్థాయి ఫిర్యాదుపై పోలీసుల సహాయ నిరాకరణ.
- రిజిస్టర్ పోస్టుపై పోలీసు కేసు నమోదు.
- కత్తి శ్రావణి ఆక్రమణలపై ఒక్కసారి పోలీసులకు ఫిర్యాదు.
- తాజాగా ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన మార్కెట్ యార్డు చైర్మెన్ హరిబాబు.
- డా.మధుసూదన్ రావుపై వైసీపీ సానుభూతి ముద్ర.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:**
నంద్యాల జిల్లా కేంద్రానికి సమీపంలోని రూ. 30 కోట్ల స్థిరాస్తి పై తెర వెనుక ఎన్నో చిత్ర విచిత్రాలు వెలుగులోకి వస్తున్నాయి. సాక్ష్యాత్తు రైతునగరం గ్రామానికి చెందిన మహిళ గుంటుపల్లె కోటేశ్వరమ్మ రాష్ట్ర అప్పటి గవర్నర్ కృష్ణకాంత్ పేరిట రిజిస్టర్ చేసిన స్మశాన వాటిక, దోభి ఘాట్లను కత్తి శ్రావణిరెడ్డి ఆక్రమించింది. ఇకపోతే కత్తి శ్రావణి భూ ఆక్రమణపై బాధితుడు డా. మధుసూదన్ రావు క్షేత్రస్థాయి ఫిర్యాదుపై పోలీసులు సహాయ నిరాకరణ చేసినట్లు బాధితుడు తెలిపారు. అదే ఫిర్యాదును రిజిస్టర్ పోస్టు ద్వారా పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. గత నెల 13న కత్తి శ్రావణి ఆక్రమణలపై మార్కెట్ యార్డు చైర్మెన్ ఒకసారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా నంద్యాల ఆర్డీవోకు హరిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు మరో ఫిర్యాదును అందజేశారు. కత్తి శ్రావణి తీవ్ర ఆరోపణలు చేస్తున్నా డా.మధుసూదన్ రావుపై వైసీపీ సానుభూతి పరుడన్న ముద్రను మూటకట్టుకున్నారు. రూ. కోట్ల విలువైన స్థలం పై చెలరేగుతున్న వివాదం
వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై జిల్లా కేంద్రంలో చర్చ జరుగుతుంది. భూ వివాదం రాజకీయ మలుపు తిరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కత్తి శ్రావణి పాత్రికేయుల సమావేశంలో డా. మధుసూదన్ రావుతోపాటు ఆయన బావమరిది బొగ్గరపు నాగరాజును లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేశారు. బొగ్గరపు నాగరాజుకు జిల్లాకు చెందిన వైసీపీలోని కీలక నేతలతో మంచి సంబంధాలు ఉండటమే రాజకీయ మలుపుకు ప్రధాన కారణంగా రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్న నేపథ్యంలో అందిస్తున్న కథనం ఇది.
డా. మధుసూదన్ రావు ఎన్నో ఏళ్ళుగా వైద్యుడిగా సేవలు అందిస్తున్నారు. జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు పేద ఆర్యవైశ్యులకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో వైద్య రంగంలోని కొందరు తమకు ఇష్టమైన వ్యక్తులకు తెర వెనుక సహాయ సహకారాలు అందిస్తారన్నది బహిరంగ రహస్యం. డా. మధుసూదన్ రావు శిల్పా, కాటసాని, పోచా కుటుంబీకులతో మంచి పరిచయం ఉంది. ముగ్గురు నేతలు ఒక్కప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఇక్కడే భూ వివాదం రాజకీయ మలుపుకు ఒక వేదికగా కనిపిస్తుంది. గత నెల 13న కత్తి శ్రావణిరెడ్డి తన అంగబలంతో డా. మధుసూదన్ రావు ఆధీనంలోని కొంత భూమిని తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఇదే విషయంపై డా. మదుసూదన్ రావు పోలీసులకు క్షేత్ర స్థాయిలో ఫిర్యాదు చేసినా ఆ ఫిర్యాదును తీసుకోలేదని ఆయన స్పష్టంగా చెబుతున్నారు. మార్కెట్ యార్డు చైర్మెన్ గుంటుపల్లి హరిబాబు అదే పోలీసుస్టేషన్ లో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయా ఫిర్యాదుల్లో స్థలం వద్దకు కత్తి శ్రావణి, ఆమె అనుయాయులు వచ్చిన, వినియోగించిన వాహనాల నెంబర్లను పొందు పరుస్తూ ఫిర్యాదు చేశారు. అదే ఫిర్యాదులో అడ్డుకోబోయిన గ్రామస్తులను రాడ్లు, కత్తులతో బెదిరిస్తూ దౌర్జన్యంగా ముందుకు వచ్చిన అంశాలను పొందు పరచారు. చివరకు అటు వైపు వస్తే చంపేస్తామని బెదిరిస్తూ నానా దుర్భషలాడినట్లు ఫిర్యాదులో పొందు పరిచారు. తాజాగా రైతునగరం 22వ వార్డు ప్రజలు ఆర్డీవో విశ్వనాథ్ కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో కోటేశ్వరమ్మ గవర్నర్ పేరుతో రిజిస్టర్ చేసిన 16 సెంట్ల దోభి ఘాట్, 30 సెంట్ల స్మశాన వాటికను కత్తి శ్రావణిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డిలు కలసి స్మశానం, దోబిఘాట్ల స్థలాలు మా పూర్వికులవని కంచె వేసి గ్రామస్తులను బెదిరిస్తూ అక్కడ కాపలాగా కొందరిని పెట్టారని పొందు పరిచారు. చివరికు మృతి చెందిన శవాలను కాల్చన్వివకుండా బెదిరించినట్లు పొందు పరిచారు. కబ్జాదారుల నుంచి గ్రామ స్మశానాన్ని కాపాడాలని కోరారు. గ్రామస్తుల ఫిర్యాదుపై రెవెన్యూ రికార్డులను పరిశీలించి నివేదిక సమర్పించాలని నంద్యాల అర్బన్ తహశీల్దార్ పత్తి శ్రీనివాసులును ఆర్డీవో ఆదేశించారు. డా.మధుసూదన్ రావు అంశంలో క్షేత్రస్థాయి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంపై సర్వత్రా చర్చనీయాంశంగా కనిపిస్తుంది. అదే ఫిర్యాదును రిజిస్టర్ పోస్టులో సంబంధిత పోలీసు అధికారులకు డా. మధుసూదన్ రావు ఫిర్యాదును పంపడంతో గత నెల 17న కత్తి శ్రావణి,వేణుగోపాల్ రెడ్డిలపై వివిధ సెక్షన్ల క్రింద పోలీసులు కేసు నమోదు చేశారు. డా.మధుసూదన్ రావు, హరిబాబు ఫిర్యాదులపై పోలీసులు సరైన సమయంలో స్పందించి ఉంటే భూ వివాదం ఇంత వివాదాస్పదంగా మారే అవకాశం ఉండేది కాదని బాధితులు చెబుతున్నారు. కోర్టులో కత్తి శ్రావణిరెడ్డి కేసు వేసి ఆమె డా.మధుసూదన్ రావుకు చెందిన కొంత స్థలంతోపాటు స్మశాన వాటికను ఆక్రమించడాన్ని అటు గ్రామస్తులు, ఇటు వైద్యుడు తప్పుబడుతున్నారు. రూ. కోట్ల విలువైన స్థలంపై తీవ్ర స్థాయిలో వివాదం చెలరేగుతున్నా అధికార యంత్రాంగం వైపు నుంచి ఎలాంటి చర్యలు ఉంటాయన్న దానిపై సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఆర్డీవో ఆదేశాలతో సర్వే నెంబర్ 110పై పూర్తి స్థాయి నివేదికను రూపొందించే పనిలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయం నిమగ్నం కావడం కొసమెరుపు.

# ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

### హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం -రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4 గా ఉన్నట్లు గుర్తింపు

న్యూఢిల్లీ,జూలై10**ఆంధ్ర ప్రగతి**

దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హార్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని దిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో



గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝుజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ దిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, దిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

# కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఐదుగురు మృతి

### కల్తీ కల్లులో రసాయనాలు ఉన్నట్లు గుర్తింపు



హైదరాబాద్,జూలై10**ఆంధ్ర ప్రగతి** కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందారు. మొత్తం 37 మంది అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆసుపత్రిలో 31 మందికి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 27 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నలుగురికి డయాలసిస్ చేస్తున్నట్లు- చెప్పారు.కూకట్‌పల్లి కల్తీ కల్లు కేసులో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రితమే కల్లు శాంపిళ్లను అధికారులు పరీక్షలకు పంపారు. కూకట్‌పల్లిలోని పలు కల్లు దుకాణాల నుంచి ఈ నమూనాలు సేకరించారు. ఈ క్రమంలో వాటిని ల్యాబ్‌లో పరీక్షించగా.. కాంపౌండ్‌లలో సేకరించిన కల్లులో కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. రసాయనాలు కలిపిన కల్లు వల్లే అస్వస్థతకు గురైనట్లు అధికారులు నిర్ధరించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఏడుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

# మార్కులు తక్కువొచ్చాయని ఆవేదన వద్దు

### ఆత్మస్థయిర్యంతో పట్టుదలగా ముందుకు సాగాలి

### లీప్ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు చేయెుచ్చు -బడ బయటే పాలిటిక్స్ ఉండాలి: లోకేశ్

పుట్టపర్తి,జూలై10**ఆంధ్ర ప్రగతి**గురుపౌర్ణమి నాడు పుట్టపర్తిలో మెగా పీటీఎమ్ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండవని.. బడి గేటు బయటనే పాలిటిక్స్ అని చెప్పుకొచ్చారు. ఒక్క మార్కు తక్కువ వస్తే విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారని... ఇలా చేయడం తప్పని.. పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సవాళ్లు ఎదుర్కోవడం అంటే తనకు ఇష్టమన్నారు. విద్యాశాఖలో లీప్ యాప్ తీసుకొచ్చామని.. దీన్ని పేరెంట్స్ అందరూ డౌన్‌లోడ్ చేసుకొని అందులో ఉండే పిల్లల వివరాలు, విద్యా ప్రమాణాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు కూడా చేయవచ్చన్నారు. డ్రగ్స్ వల్ల క్యాన్సర్ వస్తుందని... అందుకే డ్రగ్స్ వద్దు బ్రో అని పిలుపునిచ్చారు. అమ్మంటే రెండు అక్షరాలు కాదని.. అమ్మను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తాను విద్యాశాఖ మంత్రి అవగానే ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని ముఖ్యమంత్రి



చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. పిల్లలు ఇంటికి వచ్చాక చదువుపై పేరెంట్స్ బాధ్యతగా ఉండాలని సూచించారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారని.. విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటుతామని వెల్లడించారు. ప్రతి మొక్కకు గ్రీన్ పాస్ పోస్ట్ ఇస్తున్నామని తెలిపారు. గ్రీన్ పాస్ పోస్ట్ ద్వారా మొక్క పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. 2019లో మంగళగిరిలో ఓడిపోయానని... కానీ కసితో కష్టపడి



2024లో భారీ మెజార్టీతో విజయం సాధించానని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఓ యువతిపై జరిగిన సంఘటన తనను కలచి వేసిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో శ్రీ సత్యసాయి జిల్లాకు మురళీ నాయక్ మృతి చెందారని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

# తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

### 8 క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు



కర్నూలు,జూలై10**ఆంధ్ర ప్రగతి** తుంగభ జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 క్రస్ట్‌గేట్లు క్రిందకు దించి కేవలం 13క్రస్ట్‌గేట్ల గుండా మాత్రమే దిగువకు వరదనీరు విడుల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర పై భాగం ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టటడంతో తుంగభద్ర జలాశయానికి వరద నీరు తగ్గుముఖం

పట్టడంతో బుధవారం అధికారులు 8 క్రస్ట్‌గేట్లను మూసేశారు. బుధవారం సాయంత్ర 4గంటల సమయానికి అధికారులు సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.78 అడుగులకు నీటి మట్టం చేరుకోగా, జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. వివిధ సాగునీటి కాలువలకు వదులుతుండగా, జలాశయం 13క్రస్ట్‌గేట్లలో ఒక్కో గేటు- 2.5అడుగులు చొప్పు ఎత్తి 36,699 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- బోర్డు అధికారులు వివరించారు. ప్రస్తుతం జలాశయంలో 75.77 టీ-ఎంసీల నీరు నిలువ ఉంచి. గత ఏడాది ఇదే సమయానికి 51,955 క్యూసెక్కుల వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండగా 23.079 టిఎంసి నీరు నిలువ ఉన్నట్లు- తెలిపారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శివనాగిరెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన నందమూరి నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, పురపాలక ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల నందు మరియు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ దే రెడ్డి శివనాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో దే రెడ్డి శివ నాగిరెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు మంచి సందేశాన్ని దేశ భవిష్యత్తు తరగతి గార్డెన్లోని తయారవుతుందని వారిని పరిరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అనంతరం వేరేటి శివనాగిరెడ్డిని ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

### పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి అనగాని



బాపట్ల,జూలై10(**ఆంధ్ర ప్రగతి**విద్యార్థుల భవిష్యత్‌కు పేరెంట్స్, టీచర్లతో పాటు సమాజం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపల్ ఉన్నతపాఠశాలకు వెళ్లిన ఆయన.. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0లో పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో పీటీఎం 2.0 నిర్వహణ చారిత్రక మైలురాయి అని చెప్పారు. ఈ సమావేశాలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, టీ-చర్లు, పేరెంట్స్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చిందని చెప్పారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రభుత్వ బడులకు 5 లక్షల మంది విద్యార్థులను దూరం చేశారు. వైకాపా హయాంలో ఒక్క డీఎస్సీ లేదు. టీ-చర్లకు సరిగా జీతాల్లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16,347 టీ-చర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించాం' అని అనగాని అన్నారు.వినుకొండలో నిర్వహించిన పీటీ-ఎం 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పాఠశాల పండగ రాష్ట్ర విద్యా విప్లవానికి నాంది అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న రకాల పథకాల అమలుతో విద్యా వ్యవస్థకు కొత్త వెలుగులు వచ్చాయన్నారు. పారదర్శక -టె-ండర్ల వల్ల కిట్లలో రూ.63.80 కోట్లు- ఆదా అయిందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్, టీ-చర్స్, సొసైటీ- కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు.

# జనాభా పెరుగుదల వాటి పరిణామాలు పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం.

### సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 10:**

జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా

జనాభా పెరుగుదల వాటి పరిణామాలు గురించి తెల్సుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని నానాటికి పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏటా జూలై 11వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవాన్ని" నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో దీనిని ప్రారంభించింది. నానాటికీ పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లుగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు రీఛార్జి చేసుకునేందుకు లేదా సహజ వనరుల్ని పొదుపుగా వాడుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి. ప్రకృతి వనరుల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకునేలా చేయాలి లేకపోతె రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామలు సంభవిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.అలాగే ప్రపంచంలో జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, నిరక్షరాస్యత, వైద్యం మొదలగు సమస్యలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఈ విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించాలి. జనాభా పెరుగుదల వల్ల చాలా



పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త, డోన్.

మందికి ఆహారం దొరకడం లేదు. పిల్లలకు సరైన పౌష్టికాహారం అందటం లేదు. ప్రపంచ జనాభా పెరుగుతోంది కాని ఆహార ఉత్పత్తులు పెరగడం లేదు. ప్రపంచ జనాభా పెరిగే కొద్దీ మానవుల పనుల వల్ల కాలుష్యం నానాటికీ పెరుగుతుంది. అడవులు తగ్గిపోతున్నాయి. చెరువుల ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. పర్యావరణ సమతుల్యం దెబ్బతింటోంది. మానవుల అత్యాశతో... భూమికి అంతా నష్టమే జరుగుతోంది. ప్రపంచ దేశాల మధ్య ఆధిపత్య పోరు పెరుగుతోంది. ఆహార కొరత ఏర్పడుతోంది. ఆకలి చావులు ఎక్కువవుతున్నాయి. వ్యవసాయంలో యంత్రాలు, పురుగు మందుల వాడకం పెరుగుతోంది. నదులు, సముద్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు రోజూ వేల టన్నులు పెరిగిపోతున్నాయి. ఇలా జనాభా పెరుగుదల వల్ల ఎన్నో నష్టాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం భూమిపై కోట్ల మందికి ఆహారం దొరకట్లేదు. కొన్ని దేశాల్లో ఆకలికి తోడు మురికి వాడల్లలో రకరకాల వ్యాధులు వస్తున్నాయి. అక్కడి పిల్లలకు విద్య అందని ద్రాక్ష అవుతోంది. కాబట్టి ఓవైపు నుంచి కుటుంబ నియంత్రణ పాటిస్తూ... మరోవైపు... యువతను అభివృద్ధివైపు మళ్లించాల్సిన అవసరం ఉంది. జనాభాను అభివృద్ధిలో భాగం చేసినప్పుడే... అది ఆ దేశానికి భారంగా మారకుండా ఉంటుంది. ప్రపంచ దేశాలు కచ్చితమైన మంచి ప్రణాళికలతో ముందుకు సాగాడానికి ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి సమాజంలో అన్ని వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు,అధికారులు , జర్నలిస్టులు అందరు కలిసి సమిష్టి కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. జనాబా పెరుగుదల అన్నది ఒక సామాజిక సమస్య, ఇది ఒకరికి సంబంధించిన సమస్య కాదు. ఇది అందరు అర్థం చేసుకొనే వరకు ప్రపంచానికి ఈ సమస్య కొనసాగుతూనే ఉంటుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం ప్రస్తుతం ఉన్న జనాభాలో ప్రతి ఒక్కరు సామాజిక భాద్యతలు విస్మరించిన, జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ఆహారం, పిల్లల పోషణ, కాలుష్యం ,పేదరికం మొదలగునవి అన్నీ ఈ సమస్యతో ముడిపడి వున్నాయి. కాబట్టి ఇది భవిష్యత్తును దెబ్బతీసే సమస్య అని తగిన జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలియజేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# మళ్లీ థియేటర్లలోకి 'బాహుబలి'...

## రెండు భాగాలు కలిపి ఒకే సినిమాగా విడుదల

భారతీయ సినిమా చరిత్రలో ఒక సంచలనం సృష్టించిన 'బాహుబలి' చిత్రం మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా, రెండు భాగాలను కలిపి ఒకే చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ సంయుక్త భాగాన్ని ఈ ఏడాది అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి వెల్లడించారు.

ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని దర్శకుడు రాజమౌళి, కథానాయకుడు ప్రభాస్ సోషల్ మీడియాలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. "పదేళ్ల క్రితం ఒక ప్రశ్న దేశాన్ని ఏకం చేసింది. ఇప్పుడు ఆ ప్రశ్న, సమాధానం రెండూ కలిసి ఒకే గ్రాండ్ ఎపిక్‌గా వస్తున్నాయి" అంటూ ప్రభాస్ పేర్కొన్నారు. ఎన్నో జ్ఞాపకాలు, అంతులేని స్ఫూర్తినిచ్చిన ఈ ప్రయాణం పదేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని రాజమౌళి తెలిపారు.'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే సినిమాగా చూడాలన్న అభిమానుల కోరిక ఈ రీ-రిలీజ్‌తో నెరవేరనుంది.

ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు, సినీ ప్రియులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ద కాలం తర్వాత కూడా అదే ఆదరణతో 'బాహుబలి' మళ్లీ థియేటర్లలోకి రానుండటం విశేషం.

# పవన్ చేతుల్లో నా కూతురు.. నాకో వరం

## : 'హరిహర వీరమల్లు' దర్శకుడి ఎమోషనల్ పోస్ట్

పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ 'హరిహర వీరమల్లు' చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ భావోద్వేగానికి గురయ్యారు. ఓ అపురూపమైన ఫొటోను పంచుకుంటూ, అది తన హృదయానికి ఎంతో దగ్గరైందని తెలిపారు. ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళితే, జ్యోతికృష్ణ తన తండ్రి, ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం, తన భార్యతో కలిసి పవన్ ను కలిశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలో పవన్ కల్యాణ్.. జ్యోతికృష్ణ కుమార్తె అహానాను ఎత్తుకుని కనిపించారు. తన కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా ఈ ఫొటోను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "నా హృదయానికి ఎప్పటికీ దగ్గరగా ఉండే ఫొటో ఇది. కేవలం వృత్తిపరమైన జ్ఞాపకం మాత్రమే కాదు, జీవితకాలం గుర్తుంచుకునేది" అని రాసుకొచ్చారు.పవన్ పై తనకున్న గౌరవాన్ని వివరిస్తూ, "ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి పక్కన 'హరిహర వీరమల్లు' దర్శకుడిగా నిల్చోవడం ఇప్పటికీ నమ్మశక్యంగా లేదు. సినిమా గొప్పతనాన్ని, దాని పట్ల చూపించాల్సిన నిబద్ధతను తెలిపి, నాలో స్ఫూర్తి నింపిన వ్యక్తి ఆయన. ఈ ఫొటోలో నా కుటుంబం ఉంది. పవన్ గారి చేతుల్లో నా కుమార్తె అహానా ఉంది. కొన్ని ఫొటోలు కథలుగా మారతాయి. కానీ ఇది నాకు వరం లాంటిది" అని జ్యోతికృష్ణ పేర్కొన్నారు.ప్రముఖ దర్శకుడు క్రిష్ మధ్యలో వదిలివెళ్లిన 'హరిహర వీరమల్లు' ప్రాజెక్ట్‌ను, తన తండ్రి ఏఎం రత్నం కోరిక మేరకు జ్యోతికృష్ణ పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఏఎం రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## ధనుష్ సినిమా నుంచి పూజా ఔట్!



ఒకప్పుడు వరుస విజయాలతో సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా వెలుగొందిన పూజా హెగ్డేకు ఈమధ్య కాలం కలిసి రావడం లేదు. వరుస ఫ్లాపుల కారణంగా ఆమె కెరీర్ కాస్త నెమ్మదించింది. ఈ ప్రభావం తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ ఆఫర్‌పై పడింది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని పూజా హెగ్డే కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆమె స్థానంలో ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న మలయాళ బ్యూటీ మమితా బైజును ఎంపిక చేసినట్లు సమాచారం.

సినీ పరిశ్రమలో విజయాలు, అపజయాలు కెరీర్‌ను ఎంతగా ప్రభావితం చేస్తాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. గతంలో పూజా హెగ్డే దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ స్టార్ హీరోయిన్‌గా భారీ రెమ్యునరేషన్ అందుకున్నారు. అయితే 'రాధే శ్యామ్', 'బీస్ట్', 'ఆచార్య' నుంచి ఇటీవల వచ్చిన 'రెట్రో' వరకు ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఆమె క్రేజ్ కొంతమేర తగ్గింది.ఈ నేపథ్యంలోనే ధనుష్ హీరోగా దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కించనున్న కొత్త సినిమా కోసం మొదట పూజా హెగ్డేని అనుకున్నారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఆమెను పక్కనపెట్టి, 'ప్రేమలు' సినిమాతో సెన్సేషన్ అయిన మమితా బైజును ఫైనల్ చేశారని కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మమితా.. దళపతి విజయ్, సూర్య వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇప్పుడు ధనుష్ సినిమాలో ఛాన్స్ రావడంతో ఆమె కెరీర్ దూసుకుపోవడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.అయితే ఈ ఒక్క ఆఫర్ చేజారినప్పటికీ, పూజా హెగ్డే చేతిలో ప్రస్తుతం పెద్ద ప్రాజెక్టులే ఉన్నాయి. ఆమె రజనీకాంత్, విజయ్, లారెన్స్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ బిజీగానే ఉన్నారు.

### భారీ పోరాటాల చిత్రీకరణలో..

# నాని'ది పారడైజ్'.

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్'.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరో%-%సారి చేతులు కలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. స్పెషల్ గా వేసిన మాసీవ్ సెట్ లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్‌విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు.ఈ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్ గా ఉండనుంది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్‌తో కలిసి 8 భాషలలో విడుదల కానుంది. మార్చి 26, 2026న 'ది పారడైజ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# టాలీవుడ్‌లో కలకలం.. విజయ్ దేవరకొండ, రానా సహా 29 మంది సెలబ్రిటీలకు ఈడీ



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏకంగా 29 మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంపెనీలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసులు నమోదు చేసింది. ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల వంటి వారి పేర్లు ఈ జాబితాలో ఉండటం టాలీవుడ్‌లో కలకలం రేపుతోంది.

గతంలో సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ ఈ దర్యాప్తును చేపట్టింది. ఈ సెలబ్రిటీలు భారీ మొత్తంలో పారితోషికాలు తీసుకుని, నిషేధిత బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారన్నది ప్రధాన ఆరోపణ. వీరి ప్రచారం కారణంగా ఎంతోమంది యువత ఈ యాప్‌ల బారిన పడి, ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

ఈ కేసులో యాంకర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతుతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లను కూడా చేర్చారు. తెలంగాణ గేమింగ్ చట్టం, ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగా, ఇప్పుడు ఈడీ దర్యాప్తుతో ఈ కేసు మరింత తీవ్రరూపం దాల్చింది. త్వరలోనే వీరందరినీ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

### ప్రివ్యూ వేళ బ్రెయిన్ స్ట్రోక్..

# 'బ్రహ్మాండ' దర్శకుడి మృతి

టాలీవుడ్ లో విషాదం చోటు చేసుకుంది. నాలుగు రోజుల క్రితం తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథ నేపథ్యంలో తీసిన 'బ్రహ్మాండం' మూవీ ప్రివ్యూ హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించటం తెలిసిందే. సీనియర్ నటి ఆమని ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ప్రివ్యూను చూస్తుండగా.. ఈ మూవీ డైరెక్టర్ సంద్రు నగేష్ అలియాస్ రాంబాబుకు బ్రెయిన్ స్ట్రోక్ రావటం తెలిసిందే. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కుప్పకూలిపోయిన 47 ఏళ్ల రాంబాబును హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. తొలుత అపోలో ఆసుపత్రికి తర్వాత నిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం అర్ధరాత్రి వేళలో కన్నుమూశారు. ఆయనకు భార్య సరిత ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మెదక్ జిల్లా శివ్వం పేట మండలం అల్లీపూర్ నివాసి. ఆయన అంత్యక్రియల్ని బుధవారం పూర్తి చేశారు. సుదీర్ఘ సినీ కెరీర్ రాంబాబు సొంతం. దాదాపు 150 సినిమాలు.. 60 సీరియళ్లకు సహాయ దర్శకుడిగా వ్యవహరించిన ఆయన.. కొన్ని సినిమాలకు దర్శకుడిగా పని చేశారు.తన తాజా సినిమా ప్రివ్యూ వేళ.. బ్రెయిన్ స్ట్రోక్ కు గురి కావటం.. చికిత్స పొందుతూ కన్నుమూయటం సినీ వర్గాల్ని షాక్ కు గురి చేసింది. అదే సమయంలో సుదీర్ఘ కెరీర్ ఉన్న ఇండస్ట్రీకి చెందిన వ్యక్తి.. చికిత్స కోసం అపోలో నుంచి నిమ్స్ కు తరలి వెళ్లటాన్ని పలువురు తప్పుపడుతున్నారు. ఇంత పెద్ద ఇండస్ట్రీ ఉన్నప్పటికీ.. రాంబాబుకు అండగా నిలిస్తే ఏమయ్యేదన్న మాట వినిపిస్తోంది.

